


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 164 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 18 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :164 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 18 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది

- వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారన్న మంత్రి
- వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్న నారా లోకేశ్
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్




పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వం 2019-24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు.ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు.ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు

- మిగతా 2లో



### ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్!

- రికార్డుకు చేరువైన అపర కుబేరుడు
- స్పేస్ ఎక్స్ అధినేత ప్రస్తుత ఆస్తులు 850 బిలియన్ డాలర్లు
- 'స్పేస్ ఎక్స్ - ఎక్స్ ఏఐ' డీల్ కుదిరితే భారీగా పెరగనున్న మస్క్ సంపద

- మిగతా 2లో



### ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

- ఓఎంసీ కేసులో విచారణకు గ్రీన్ సిగ్నల్!
- డిశ్చార్జ్ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు
- పొరపాటును సవరిస్తున్నామంటూ కోర్టు వ్యాఖ్య

- మిగతా 2లో



### వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

### మండలిలో అచ్చెన్నాయుడు ఫైర్

- లడ్డూ కల్తీని నాటి టీటీడీ చైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న
- వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ
- హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్
- జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి
- తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు."తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో

### విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు
- నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల

- మిగతా 2లో




### మండలిలో రభస చేయించి జగన్ ఇంట్లో నవ్వుకుంటున్నారు

### జనసేన ఎమ్మెల్యేల విమర్శలు

- బడ్జెట్‌పై చర్చను పక్కదారి పట్టించేందుకే మండలిలో వైసీపీ రభస అంటూ ఫైర్
- చైర్మన్ పోడియం ఎక్కిన వైసీపీ ఎమ్మెల్సీల తీరును తీవ్రంగా ఖండించిన జనసేన
- ప్రజా సమస్యలపై చర్చించే ఉద్దేశం వైసీపీకి లేదని విమర్శలు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ జరగకుండా ఉండేందుకే వైసీపీ శాసనమం డలిలో ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తోందని జనసేన ఎమ్మెల్యేలు తీవ్రంగా ఆరోపించారు.

- మిగతా 2లో

### చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...

### ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను

- ప్రైవేట్ విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్' ప్రతిపాదన
- ప్రభుత్వ పాఠశాలల మైదానాలను రుసుముతో వాడుకునే అవకాశం
- విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం
- ఫిట్‌నెస్‌లో మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆదర్శమన్న నాగబాబు
- చదువుతో పాటు ఆటలు, యోగా తప్పనిసరి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని

- మిగతా 2లో



### హైదరాబాదులో అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్

- హైదరాబాద్ టోలిచౌకిలో పోలీసుల భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్
- వీసా గడువు ముగిసి అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్
- 250 మంది పోలీసులతో పారామౌంట్ కాలనీ, ఐఏఎస్ కాలనీలో సోదాలు
- పత్రాలు లేని 30 బైక్‌లు, అక్రమ మద్యం, గ్యాస్ సిలిండర్లు స్వాధీనం
- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించిన పోలీసులు

- మిగతా 2లో

### 'ఐబొమ్మ' రవికి బెయిల్ మంజూరు... కోర్టు షరతులు ఇవే!

- ఐబొమ్మ పైరసీ కేసులో ప్రధాన నిందితుడు రవికి బెయిల్
- షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన నాంపల్లి కోర్టు
- పాస్‌పోర్ట్ స్వాధీనం చేయాలని, దేశం విడవొద్దని ఆదేశం
- ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి
- గతంలో రవి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన కోర్టులు

- 2లో






### బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని... ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్

- బంగ్లాదేశ్ 11వ ప్రధానిగా తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారం
- రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణంపై బీఎన్‌పీ ఎంపీల నిరాకరణ
- ఎంపీలతో తొలిసారిగా ప్రమాణం చేయించిన ప్రధాన ఎన్నికల కమిషనర్
- నూతన ప్రభుత్వం ముందు ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టే సవాలు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ప్రపంచ భద్రతపై ‘అణు’మేఘాలు!

అమెరికా –రష్యా దేశాల మధ్య అణ్వాయుధాల నియంత్రణకు మిగిలి ఉన్న ఏకైక రక్షణ కవచం ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ముగిసింది. 2026 ఫిబ్రవరి 5తో దీని గడువు తీరిపోగా.. రెండు దేశాలూ మంకుపట్టు వీడకపోవడంతో.. కొత్త ఒప్పందం కుదరలేదు. దీంతో ప్రపంచ భద్రతను ప్రమాదంలోకి నెట్టింది. యావత్ భూమండలాన్ని నాలుగైదుసార్లు బూడిద చేయగల స్థాయి అణ్వాయుధాలు ఇప్పటికే ఈ రెండు దేశాల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా కొత్త ఒప్పందం కుదరకపోతే.. ఈ రెండు దేశాల మధ్య మళ్లీ ‘న్యూక్లియర్’ రేస్ ప్రారంభమయ్యే ప్రమాదం పొంచిఉంది. అదే జరిగితే మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. మాన్‌హట్టన్ ప్రాజెక్టు పేరుతో 1942లో అణుబాంబుల తయారీని ప్రారంభించిన అమెరికా.. 1945 జులైలో మొట్టమొదటి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అమెరికాను చూసి సోవియట్ యూనియన్ 1943లో తన అణుబాంబుల తయారీ ప్రాజెక్టును మొదలుపెట్టి 1949లో తొలి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అప్పటి నుంచి అగ్రరాజ్యాలుగా ఉన్న ఆ రెండు దేశాల మధ్య న్యూక్లియర్ రేస్ ప్రారంభమైంది. మధ్యలో కొన్ని ఒప్పందాలవల్ల వాటిని నియంత్రించగలిగినా.. ఇప్పటికీ ఆ రెండు దేశాల దగ్గర అణ్వాయుధాలు గుట్టలుగా పడి ఉన్నాయి. అంతర్జాతీయ రక్షణ సంస్థల అంచనాల ప్రకారం ప్రస్తుతం అమెరికా వద్ద 5,044 న్యూక్లియర్ వెపన్స్ ఉండగా.. అదే రష్యా వద్ద 5,580 అణు బాంబులు ఉన్నాయి. అణ్వాయుధాలతో ప్రపంచానికి తీవ్ర ప్రమాదమని గుర్తించిన ఈ అగ్రరాజ్యాల గత పాలకులు వీటి నియంత్రణ కోసం కొన్ని ఒప్పందాలు చేసుకొని పాటించారు. 1970 దశకంలో కుదుర్చుకున్న కుదిరిన ‘సాల్ట్– 1’, ‘సాల్ట్– 2’ ఒప్పందాల వల్ల అణ్వాయుధాల తయారీ పరుగుకు కొంత మేరకు బ్రేకులుపడ్డాయి. 1987లో కుదిరిన ‘ఐఎన్‌ఎఫ్’ ఒప్పందం ద్వారా మధ్యశ్రేణి దూరం వెళ్లే క్షిపణులను పూర్తిగా నిషేధించారు. అయితే 2019లో అమెరికా దీని నుంచి వైదొలగింది. సోవియట్ యూనియన్ విడిపోతున్న సమయంలో 1991లో కుదిరిన ‘స్టార్ట్–1’ ఒప్పందం చరిత్రలోనే అతిపెద్ద నిరాయుధీకరణకు దారితీసింది. అప్పుడు చాలా వరకు అణువార్ హెడ్లను నిర్వీర్యం చేశారు.

‘స్టార్ట్–2’ ఒప్పందం ద్వారా మల్టిపుల్ వార్ హెడ్లను నిషేధించే ప్రయత్నం జరిగింది. 2002 వచ్చిన ‘సార్ట్’ లో వచ్చిన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం రెండు దేశాల మధ్య ఆయుధాలను గణనీయంగా తగ్గించింది. చివరగా 2010లో కుదిరిన ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ద్వారా రెండు దేశాలు మోహరించే అణ్వాయుధాల సంఖ్యను 1,550 కే పరిమితం చేసింది. ఇప్పుడు ఈ గడువు తీరిపోవడంతో పాత కథ మళ్లీ మొదటికొచ్చింది. అమెరికా –రష్యా దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరడానికి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిజానికి న్యూ స్టార్ట్ ఒప్పందం గడువు ముగిసే సమయానికి.. ఎలాంటి షరతులు లేకుండా దీన్ని కనీసం ఒక ఏడాది పాటైనా స్వచ్ఛందంగా పొడిగించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రతిపాదన తెచ్చారు. కానీ అమెరికా దానికి ససేమిరా అన్నది. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలుపెట్టిన తర్వాత అమెరికా –రష్యా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికా తమను వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నదని, అణు స్థావరాల తనిఖీలను రష్యా నిలిపి వేసింది. అమెరికా అధికారులు తమ భూభాగంలోకి అడుగుపెట్టడానికి వీల్లేదని చెప్పింది. దీంతో తనిఖీలకు అనుమతించకుండా.. కేవలం కాగితాలమీద ఒక ఏడాది ఒప్పందం పొడిగిస్తామంటే పారదర్శకత ఉండదని అమెరికా వాదించింది. మరోవైపు కొత్త మెరుగైనా ఒప్పందం కావాలని, చైనాను చేర్చాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేసింది. కేవలం రష్యా, అమెరికా మాత్రమే ఒప్పందం చేసుకుంటే లాభం లేదని, ఇప్పుడు చైనా కూడా విపరీతంగా అణుబాంబులను తయారు చేస్తున్నదని, కాబట్టి చైనాను కూడా ఈ ఒప్పందంలో కలపాలని అమెరికా పట్టుబడుతున్నది. చైనా దీనికి ఒప్పుకోవడం లేదు. దీంతో చర్చలు ఆగిపోయినట్టు తెలుస్తున్నది.

గత ఒప్పందాల వల్ల ఒక దేశం మరో దేశానికి సంబంధించి అణు స్థావరాలను 18 సార్లు తనిఖీ చేసే అవకాశముండేది. కొత్త ఒప్పందం కుదరకపోవడంతో ఆ అవకాశం లేదు. దీంతో పారదర్శకత లోపించి.. ఒకరిపై ఒకరు అనుమానంతో రెండు దేశాలూ అధిక సంఖ్యలో అణ్వాయుధాలు తయారు చేసే ప్రమాదమున్నది. పరిమితులు లేకపోవడంతో పాతవాటినీ ఆధునీకరించడంతోపాటు కొత్త వాటిని కూడా తయారు చేసుకునే వీలుంది. దీనికి తోడు ఇప్పుడు ఏఐ టెక్నాలజీ కూడా వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను న్యూక్లియర్ వెపన్స్‌కు వాడితే.. ఏ చిన్న టెక్నికల్ పొరపాటు జరిగినా.. మనుషులతో సంబంధం లేకుండానే.. బాంబులు వాటంతట అవే ప్రయోగించబడే ముప్పు సైతం పొంచి ఉన్నది. ఈ ఆయుధాల రేసుకోసం వినియోగించే అధిక వ్యయం వల్ల ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సైతం పక్కనపెట్టే ప్రమాదమున్నది. రెండు దేశాల మధ్య పంతాలు చూస్తుంటే.. ఇప్పటికిప్పుడు కొత్త ఒప్పందం కుదిరే పరిస్థితులు కనిపించడం లేదు. కానీ పరిష్కార మార్గాలు పూర్తిగా మూసుకుపోలేదు. ముందుగా అమెరికా –రష్యా కనీస స్థాయి చర్చలను పునరుద్ధరించడం అవసరం. డేటా మార్పిడి, పరిమిత తనిఖీలు, కొత్త సాంకేతిక ఆయుధాలపై ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలను మరింత సక్రియంగా ఉపయోగించాలి. భద్రత కోసం రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి.. దౌత్యమార్గాలను ఎంచుకోవాలి. భారత్, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ లాంటి దేశాలను సైతం కలుపుకొని పోయి.. అందరూ కలిసి ఒకే వేదికపై మాట్లాడుకోవాలి. ఎందుకంటే అణుయుద్ధం వస్తే గెలిచే దేశం అంటూ ఏదీ ఉండదు. మిగిలేది బూడిద మాత్రమే అనే విషయాన్ని అగ్రరాజ్యాల పాలకులు గుర్తించాలి.

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

- మొదటి పేజి తరువాయి

గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు.అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని ఆమె దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.

**సీబీఐ కీలక వాదనలు**

ఈ కేసులో శ్రీలక్ష్మి పాత్రపై సీబీఐ కోర్టులో బలమైన వాదనలు వినిపించింది. మైనింగ్ నిబంధనల్లోని ‘క్యాప్టివ్ మైనింగ్’ అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగా తొలగించి, అక్రమాలకు దారులు తెరిచారని సీబీఐ ఆరోపించింది. ఈ అక్రమ వ్యవహారంలో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని, ఆ సమయంలోనే ఆమె మరిది భారీగా అక్రమాస్తులు కూడబెట్టుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

**పొరపాటును సవరిస్తున్నాం..**

ఈ కేసును విచారించిన జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. “గతంలో ఈ కేసును వేరే కేసుగా భావించి పొరపాటున స్టే ఇచ్చాము. ఇప్పుడు ఆ పొరపాటును సవరిస్తున్నాము. నిందితులు ఆ స్టేను ఇప్పటివరకు ఎంజాయ్ చేశారు” అని ధర్మాసనం పేర్కొంది. దీంతో, శ్రీలక్ష్మి ఇప్పుడు తప్పనిసరిగా కోర్టు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని న్యాయ వర్గాలు చెబుతున్నాయి.

# మండలిలో రభస చేయించి జగన్ ఇంట్లో నవ్వుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

తమ పార్టీ ఎమ్మెల్సీలతో మండలిలో రభస చేయించి, చైర్మన్ పోడియం ఎక్కించి మరీ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తూ వైసీపీ అధినేత జగన్ ఇంట్లో కూర్చొని నవ్వుకుంటూ వికృతానందం పొందుతున్నారని వారు విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. “అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు, బీసీ వర్గాలకు రూ.50 వేల కోట్లకు పైగా కేటాయింపులు చేయడం చారిత్రాత్మకం. ఇంతటి కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఓపిక, ధైర్యం లేక వైసీపీ తన సంఖ్యా బలంతో మండలిలో గొడవకు దిగింది. జగన్‌కు గొడవ, గోల లేకపోతే నిద్ర పట్టదు. అందుకే విలువైన సభా సమయాన్ని వృథా చేస్తున్నారు” అని మండిపడ్డారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ.. “అసెంబ్లీకి రాని వారు, మండలిలో సమయం ఉన్నా చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు, కేవలం రభస చేయడమే కావాలి. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సమగ్ర బడ్జెట్ రూపొందిస్తే, దానిపై మాట్లాడలేక సభలో రచ్చ చేస్తున్నారు. చైర్మన్ పోడియం ఎక్కిన వైసీపీ సభ్యుల అప్రజాస్వామిక తీరును జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది” అని స్పష్టం చేశారు.

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను

# స్కూళ్లకు దూరం చేసింది

- మొదటి పేజి తరువాయి

చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు– నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మనబడి – మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోందని అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో ఎన్నో పాఠశాలలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదని అన్నారు. గత ఐదేళ్లలో నాడు–నేడు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు పూర్తి చేయాలని గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక ‘అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష–2026’కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి.ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే ‘మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్’, 20న నిర్వహించే ‘కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్’ కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్!

టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న ఆయన, అతి త్వరలోనే ‘తొలి ట్రిలియనీర్’ హోదాను దక్కించుకోనున్నారని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ముగిసేలోపే మస్క్ ఈ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది.

**సంపదలో అగ్రస్థానం..**

ప్రస్తుతం మస్క్ నికర ఆస్తుల విలువ 850 బిలియన్ డాలర్లకు చేరింది. ఫిబ్రవరి నాటికి 800 బిలియన్ డాలర్ల మార్కును దాటిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. మస్క్ సంపద ఏ స్థాయిలో ఉందంటే.. ప్రపంచంలోని మరో ముగ్గురు అగ్రశ్రేణి కుబేరుల మొత్తం సంపద కంటే ఇది ఎక్కువ. లారీ పేజ్ (గూగుల్): 251 బిలియన్ డాలర్లు, సెర్గీ బ్రిన్ (గూగుల్): 231 బిలియన్ డాలర్లు, మార్క్ జుకర్‌బర్గ్ (మెటా): 219 బిలియన్ డాలర్లు.. ఈ ముగ్గురి మొత్తం సంపద 701 బిలియన్ డాలర్లు కాగా మస్క్ ఒక్కరి సంపదే 850 బిలియన్ డాలర్లు కావడం విశేషం.

**ట్రిలియన్ మార్కుకు చేర్చే ‘స్పేస్ ఎక్స్ -- ఎక్స్ ఏఐ’ డీల్**

మస్క్ సంపద ఇంత వేగంగా పెరగడానికి ఇటీవల జరిగిన ఒక భారీ ఒప్పందమే

ప్రధాన కారణం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్ ఏఐని స్పేస్ ఎక్స్ 1.25 ట్రిలియన్ డాలర్లతో కొనుగోలు చేసింది. విలీనమైన ఈ కొత్త సంస్థలో మస్క్‌కు 43 శాతం వాటా ఉంది. దీని విలువ సుమారు 530 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం.

**మస్క్ ఆస్తుల విభజన**

స్పేస్ ఎక్స్/ ఎక్స్ ఏఐ వాటా: 530 బిలియన్ డాలర్లు

టెస్లా వాటా(12%): 178 బిలియన్ డాలర్లు

**త్వరలో 1.5 ట్రిలియన్ డాలర్లకు..**

ఈ ఏడాది మస్క్ ట్రిలియనీర్‌గా మారే అవకాశం 75 శాతం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీనికి అదనంగా త్వరలోనే స్పేస్ ఎక్స్ సంస్థ ఐపీఓ ద్వారా సుమారు 25 బిలియన్ డాలర్లను సమీకరించాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ విజయవంతమైతే, మస్క్ నికర విలువ ఏకంగా 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది.

## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని... ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్

బంగ్లాదేశ్‌లో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. దేశ 11వ ప్రధానమంత్రిగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిక్ రెహ్మాన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయం సాధించడంతో ఆయన ప్రధాని పీఠాన్ని అధిష్టించారు. దాదాపు 35 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధాని కావడం విశేషం.ఢాకాలోని జాతీయ పార్లమెంట్ సౌత్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్, తారిక్ రెహ్మాన్‌తో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు 50 మంది సభ్యుల మంత్రివర్గం కూడా ప్రమాణం చేసింది. ఈ కేబినెట్‌లో 25 మంది మంత్రులు, 24 మంది సహాయ మంత్రులు, ముగ్గురు టెక్నోక్రాట్‌లు ఉన్నారు. తొలిసారి ఎన్నికైన వారితో పాటు పలువురు కొత్త ముఖాలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

అంతకుముందు, పార్లమెంట్ సభ్యులుగా బీఎన్‌పీకి చెందిన 209 మంది ఎంపీలు ప్రమాణం చేశారు. అయితే, రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణ పత్రంపై సంతకాలు చేయడానికి పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వారు నిరాకరించారు. తాము కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కాలేదని, అందుకే ఆ ప్రమాణాన్ని స్వీకరించబోమని బీఎన్‌పీ నేత సలావుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు.బీఎన్‌పీ వైఖరిని నిరసిస్తూ జమాత్–ఎ–ఇస్లామీ, ఇస్లామీ ఆందోళన్, నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ)లతో కూడిన 11 పార్టీల కూటమి తొలుత ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించాలని నిర్ణయించింది. అయితే, కొద్దిసేపటికే ఈ రాజకీయ డ్రామాకు తెరపడింది. జమాత్ నేతృత్వంలోని కూటమి, స్వతంత్రులు, ఇస్లామీ ఆందోళన్ బంగ్లాదేశ్, ఎన్‌సీపీ ఎంపీలు వేర్వేరుగా ప్రమాణం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఏఎంఎం నసీర్ ఉద్దీన్ కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణం చేయించడం గమనార్హం.ఫిబ్రవరి 12న 299 పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకోగా, రాడికల్ ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాత్–ఎ–ఇస్లామీ 68 స్థానాల్లో విజయం సాధించింది. రెండు చోట్ల గెలిచిన తారిక్ రెహ్మాన్, బోగ్రా–6 స్థానాన్ని వదులుకుని, ఢాకా–17 ఎంపీగా ప్రమాణం చేశారు. గత 18 నెలలుగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.కాగా, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యారు. బంగ్లాదేశ్ లో కొలువుదీరిన నూతన ప్రభుత్వానికి ఆయన భారత్ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ‘ఐబొమ్మ’ రవికి బెయిల్ మంజూరు...

# కోర్టు షరతులు ఇవే!

సినిమా పైరసీ కేసులో సంచలనం సృష్టించిన ‘ఐబొమ్మ’ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి ఎట్టకేలకు ఊరట లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అతనికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్‌లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దక్షిణ భారత సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను అక్రమంగా అప్‌లోడ్ చేస్తూ సినీ పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించాడనే ఆరోపణలతో రవిపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అరెస్టయిన నాటి నుంచి రవి జైల్లోనే ఉన్నాడు. గతంలో అతని బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు, హైకోర్టు తిరస్కరించాయి. తాజాగా మరోసారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, కఠిన షరతులతో బెయిల్‌కు అంగీకరించింది.

**కోర్టు విధించిన షరతులు**

పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సరెండర్ చేయాలి. ప్రతిరోజూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుల ముందు హాజరు కావాలి. కోర్టు అనుమతి లేకుండా

దేశం విడిచి వెళ్లరాదు. ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్న ఆదేశాలతో రవి జైలు నుంచి బయటకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఐబొమ్మ సైట్ వల్ల కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే పైరసీకి గురవుతుండటంతో చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో రవికి బెయిల్ లభించడం కేసులో కీలక పరిణామంగా మారింది.

## హైదరాబాదులో అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్

హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గోల్కొండ జోన్ పరిధిలోని టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉంటున్న 23 మంది విదేశీయులను అదుపులోకి తీసుకున్నారు.గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సుమారు 250 మంది పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. పారామౌంట్ కాలనీ (గేట్లు 1 నుంచి 4), ఐఏఎస్ కాలనీ, హకీంపేట్ కుంట ప్రాంతాల్లో పక్కా సమాచారంతో పోలీసులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) అధికారుల సహాయంతో ఈ సోదాలు జరిగాయి. వివిధ దేశాలకు చెందిన 23 మంది అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. వీరి వీసా, పాస్‌పోర్ట్ గడువు ముగిసినట్లు తేలింది.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న 9 గ్యాస్ సిలిండర్లు, చట్టవిరుద్ధంగా నిల్వ ఉంచిన 53 మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నివాస చట్టాలను కఠినంగా అమలు చేస్తామని డీసీపీ చంద్రమోహన్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. కాగా, అదుపులోకి తీసుకున్న విదేశీయులు ఏ దేశస్థులనే వివరాలను పోలీసులు వెల్లడించలేదు. టోలిచౌకి, పారామౌంట్ కాలనీ ప్రాంతాల్లో ఆఫ్రికన్ దేశాలకు చెందిన వారు ఎక్కువగా నివసిస్తుంటారు. గతంలోనూ డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ప్రమేయం ఉన్న పలువురు విదేశీయులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి దేశాలకు తిప్పి పంపిన విషయం తెలిసిందే.

# చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...

## ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను

- మొదటి పేజి తరువాయి

ప్రతిపాదిం చారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా ప్రైవేట్ విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో “కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్”ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. “70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల ‘టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్’ అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు” అని నాగబాబు ప్రశంసించారు. “ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి” అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆక్వా రైతులకు వరం: యూనిట్ విద్యుత్ రూ. 1.50 మాత్రమే: మంత్రి గొట్టిపాటి

## 5.21 లక్షల మంది ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ ప్రయోజనం

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 17**

ఆక్వా రైతులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం యూనిట్‌కు కేవలం రూ. 1.50లకే విద్యుత్ అందిస్తోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ తెలిపారు. శాసనసభలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. ఆక్వా రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలపై వివరణ ఇచ్చారు. ?ఆక్వా సాగు చేసే రైతులకు అసలు విద్యుత్ ధర యూనిట్‌కు రూ. 3.85 ఉండగా, ప్రభుత్వం రూ. 2.35 రాయితీని భరిస్తూ రైతులకు కేవలం రూ. 1.50 ధరకే సరఫరా చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ



హయాంలో ఉన్న పది ఎకరాల పరిమితిని సవరించి, జోన్, నాన్-జోన్ విధానం ద్వారా రైతులకు వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 50 వేల విద్యుత్ కనెక్షన్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం మొత్తం 5.21 లక్షల మంది ఆక్వా రైతులు ఈ లబ్ధి పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. మత్స్యశాఖ ద్వారా లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని, ఆక్వా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యలను పరిష్కరించండి



**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఇంటూరి**
**ఎడమకాలువ పనులు పూర్తి చేయాలి**
**స్టాప్ లాక్ గేట్లు ఏర్పాటు చేయండి**
**హెడ్ రెగ్యులేటర్ల ఆధునీకరణ కూడా అత్యవసరం**
**ఎమ్మెల్యే ప్రశ్నలకు జవాబు ఇచ్చిన మంత్రి నిమ్మల**
**రాళ్లపాడుకు 2.54 కోట్లు ఇచ్చామని వెల్లడి**
**అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కారం చేస్తామన్న మంత్రి**



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 17:**

రాళ్లపాడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రిజర్వాయర్ గేట్లు, హెడ్ రెగ్యులేటర్ల ఆధునీకరణపై అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం గళం వినిపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూనే తక్షణం చేపట్టాల్సిన పనుల గురించి ఎమ్మెల్యే ప్రస్తావించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీరు అందించే ప్రధాన వనరు రాళ్లపాడు రిజర్వాయర్ అని పేర్కొన్నారు. 1958 లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.రాళ్లపాడు ఎడమ కాలువ కింద 4,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 1,500 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోంది. కాలువను విస్తరించి, చివరన ఉన్న రైతులకు కూడా నీరు అందించాలి అని అన్నారు. 1996 వరదల తర్వాత ప్రాజెక్టు మరమ్మతుల్లో భాగంగా గేట్లు ఏర్పాటు చేసినా, 'స్టాప్ లాక్ గేట్లు' లేకపోవడంతో నీటి విడుదలలో ఒక్కోసారి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మెకానికల్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రిపేర్లు చేయటం కష్టంగా ఉంటుంది. ప్రాజెక్టు భద్రతకు ముప్పు రాకముందే స్టాప్ లాక్ గేట్లను ఏర్పాటు చేయాలి అని అన్నారు. పురాతన పద్ధతిలో, రాతి కట్టడంతో ఉన్న హెడ్ రెగ్యులేటర్లను మార్చాల్సిన అవసరం ఉంది. ఆధునీకరణ లేకపోవడంతో గతంలో నీళ్లు ఇవ్వటానికి ఇబ్బందులు పడాల్సి వచ్చింది. చివరకు జనరేటర్ సహాయంతో నీళ్లు విడుదల చేశాం. ఆధునిక సాంకేతికతతో హెడ్ రెగ్యులేటర్లను ఆపరేట్ చేసేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.వరదలు వచ్చినప్పుడు, వేసవి కాలాల్లో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రశ్నకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ రాళ్ళపాడు రిజర్వాయర్ ప్రాజెక్టును 1.10 టీఎంసీల సామర్థ్యంతో 16,000 ఎకరాలకు సాగునీరు 116 గ్రామాలకు త్రాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈ రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా 14,500 ఎకరాలకు, ఎడమ కాలువ ద్వారా 1,500 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది అని అన్నారు.రాళ్లపాడు ఎడమ కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిన మాట వాస్తవం. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, 2018లో ఈ పనులకు 36.50 కోట్లు మంజూరు చేశాం. కానీ వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చాక ఈ పనులను రద్దు చేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరినట్లుగా రాళ్లపాడు ఎడమ కాలువ పనులు అత్యవసరమని భావించి, వాటికి రీ-ఎస్టిమేషన్ వేసి, ఆ పనులను పూర్తి చేస్తాం.రాళ్ళపాడు ప్రాజెక్టుకు సంబంధించి ఈ 20 నెలల కాలంలో48 పనులకు గాను 2.54 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది అని అన్నారు.అలాగే కందుకూరు నియోజకవర్గంలో చెరువులు, కాలువల రిపేర్లు, ఇతర ఆధునీకరణ సహా 140 పనులకోసం 8.32 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. రాళ్ళపాడు రిజర్వాయర్ పురాతనమైనది కాబట్టి ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరిన విధంగా స్టాప్ లాక్ గేట్లు, హైడ్రాలిక్ గేట్లు, ఇతర మెకానికల్ మరమ్మతులను పరిశీలించి, ఆ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారు.

## చిన్నారుల సమగ్ర ఎదుగుదలే

# లక్ష్యంగా పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**



అంగన్వాడిలలోని చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించాలని సి.డి.పి.ఓ.లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వయసుకు తగినట్లుగా పిల్లల బరువు, ఎదుగుదల ఉండాలన్నారు. పోషకాహార లోపం, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఇలాంటి పిల్లలు ఉన్న అంగన్వాడి కేంద్రాలతో పాటు సూపర్వైజర్ లు లేని ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలపైనా సిడిపిఓలు మరింత దృష్టి సారిచాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు మంచి ఆహారాన్ని ఎన్.ఆర్.సీ.లో కాకుండా స్థానిక అంగన్వాడీ



కేంద్రాలు, లేదా చిన్నారుల ఇంటి వద్దే అందించేందుకు ప్రభుత్వ పరంగా ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. ఈ విధంగా బాధపడుతున్న చిన్నారులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి.ఎస్.ఆర్ ) ద్వారా సహాయం లభించేలా తాను కూడా చర్యలు తీసుకుంటానన్నారు. సి.డి.పి.వో.లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అంగనవాడి సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి పాల్గొన్నారు.

# సార్ మీరే నాకు న్యాయం చేయాలి

**వృద్ధాప్యంలో ఉన్న తన ఇంటిని, లాక్కొని, రోడ్డున పడేశారు**

**జెసి కి వినతి పత్రం అందజేసిన వృద్ధుడు యేసయ్య**





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ఆరోగ్యం సరిలేనప్పుడు తన చేత వేలు ముద్దలు వేయించుకొని తన ఇంటిని తమ బంధువులే స్వాధీనపరచుకున్నారని, తన ఇంటిని కాపాడాలంటూ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును యేసయ్య అనే వృద్ధుడు ప్రాధాయపడ్డాడు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో హనుమంతుని పాడు మండలం హనుమంతపురం గ్రామానికి చెందిన 73 సంవత్సరాలు కలిగిన వృద్ధుడు తలారి యేసయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అనారోగ్య సమయంలో మతిస్థిమితం లేనప్పుడు తన బంధువులు వేలిముద్రలు వేయించుకొని తన ఇంటిని కాజేశారన్నారు. అనంతరం తన ఇంటిని వేరే వారికి విక్రయించడంతో వారు తన ఇంటి మీదికి వచ్చి దౌర్జన్యంగా బెదిరిస్తూ ఇంటిని ఖాళీ చేయాలని ఇంట్లో ఉన్న వస్తువులను రోడ్డు మీద పడవేశారన్నారు. తనకు ఎవరూ లేరని తల దాచుకుంటున్న ఇంటిని కూడా బంధువులు అత్యాశతో అక్రమంగా ఇతరులతో కలిసి నాకు అన్యాయం చేశారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తనకు నీడనిచ్చే నా ఇంటిని ఇతరుల చెర నుండి, విడిపించి తనకు న్యాయం చేయాలని వృద్ధుడు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును వేడుకున్నాడు.

## నారాయణస్వామిని

# హంసవాహనంపై గ్రామోత్సవం

### ప్రత్యేక ఆకర్షణగా కేరళ డప్పుల నృత్యాలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మిట్టపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకట్రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారిని హంసవాహనంపై ఘనంగా గ్రామోత్సవంగా నిర్వహించారు.ఉత్సవం ప్రారంభానికి ముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసి, పుష్పాలంకరణలతో అలంకరించిన హంస వాహనంపై స్వామివారిని ప్రతిష్ఠించి గ్రామ వీధుల గుండా ఊరేగింపును ప్రారంభించారు. రంగురంగుల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనంపై స్వామివారి దర్శనం, విశాఖపట్నం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన కేరళ డప్పుల నృత్యాలు భక్తులను ఆకర్షించాయి బాణాసంచా శబ్దాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తి గీతాలు గానాలు జై జై ధ్వనాలతో నారాయణస్వామి నామ స్మరణతో మార్మోగాయి ఈ సందర్భంగా కొమ్మినేని వెంకట్రావు



కుటుంబ సభ్యులను ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ లు నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేసి స్వామివారి



శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా కొమ్మినేని వెంకట్రావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి కృపతో గ్రామస్వాన్ని నిర్వహించగలిగినందుకు ఆనందంగా ఉందని తెలిపారు గ్రామోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన దేవస్థాన సిబ్బందికి, గ్రామస్తులకు భక్తులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఐరన్ ఓర్.. ఖనిజాలను వెలికి తీసేందుకు ముందుకు రావాలి

### - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జిల్లాలో ఐరన్ ఓర్, ఇతర ఖనిజాలను వెలికి తీసేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు అవసరమైన భూములకు క్లియరెన్స్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా అటవీ అధికారి ( టెరిటోరియల్ ) వినోద్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఖనిజాలు ఉన్న భూములు రెవెన్యూ, అటవీ శాఖల పరిధిలో ఉన్నందున, కొన్నిచోట్ల సరిహద్దు పై స్పష్టత లేనందున జాయింట్ సర్వే చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఖనిజాలు ఉన్న భూములను అటవీ శాఖ నుంచి తీసుకోవాల్సి వస్తే ఆ మోతాదుకు తగినట్లుగా అడవులు పెంచేందుకు నష్టపరిహార భూములను కూడా అటవీ శాఖకు ఇస్తామన్నారు. అనంతరం గనులు, అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని వారికి చెప్పారు.







# కరెంట్ చౌర్యంపై దాడులు...



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

పుల్లలచెరువు మండలంలో అక్రమ విద్యుత్ వినియోగంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మండలం వ్యాప్తంగా 45 బృందాలుగా విడిపోయిన అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి 910 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. తనిఖీల్లో వివిధ రకాల అక్రమాలు బయటపడగా, మొత్తం 5,22, 500 రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు మార్కాపురం డివిజన్ పర్యవేక్షణ ఇంజనీర్ పి.వి. నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ ప్రత్యేక దాడుల్లో 19 మంది అధికారులు, 126 మంది సిబ్బంది పాల్గొన్నారు. మీటర్ ఉన్నప్పటికీ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 17 మందిపై కేసులు నమోదు చేసి1,85,000 రూపాయలు అపరాధ రుసుము విధించారు. అదేవిధంగా అనుమతించిన కేటగిరీకి మించి అధిక లోడ్‌తో విద్యుత్ వినియోగిస్తున్న 27 మందికి 1,67,500 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఇతర సాంకేతిక లోపాలు, నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి మిగిలిన మొత్తాన్ని వసూలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అక్రమ విద్యుత్ వినియోగం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని, ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఇంజనీర్ నాగేశ్వరరావు హెచ్చరించారు. వినియోగదారులు చట్టబద్ధంగా విద్యుత్ వినియోగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. నాగేశ్వరరావు, డి.పి.ఇ టి. హైమావతి, ఎ.డీలు, ఏ.ఈలు, జె.ఈలు, ఓడయం సిబ్బంది, జె.ఎల్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పాగాలంకరణ దర్శనం మోక్షదాయకం

**– ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు**





**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 17**

భూకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో జరిగిన పాగాలంకరణ చూడటం మోక్షదాయకం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో పాగాలంకరణకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శివలీలలు, శివమహత్యం, శ్రీశైలక్షేత్ర వైశిష్టంపై వ్యాఖ్యానం నిర్వహించినట్లు తెలిపారు. వీరితోపాటు వ్యాఖ్యాతలుగా ప్రముఖ పండితులు మహంతయ్య, హయగ్రీవాచార్యులు వ్యవహరించినట్లు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వ్యాఖ్యాతగా వ్యవహరించటంపట్ల పలు సాహితీ, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# సిఎస్పురంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎస్. మురళి ఆధ్వర్యంలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థిని-విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా డా. ఎస్. మురళి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగులను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించారు. చేతి వేళ్ల గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, భోజనం చేయడానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మలమూత్ర విసర్జన అనంతరం చేతులను శుభ్రపరచుకోవడం వంటి అలవాట్లు పాటించాలని సూచించారు. మండల వ్యాప్తంగా మొత్తం 5779 మంది పిల్లలకు గాను 5497 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుద్ధ హృదయంతో దేవుని ధ్యానించాలి

## దోర్నాల దైవ సేవకుల సమావేశంలో పాస్టర్ యోబు పిలుపు

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 16**

దేవుని సన్నిధిలో నిలవాలంటే పరిశుద్ధ హృదయం అవసరమని, పవిత్ర హృదయంతో దేవునికి ప్రార్థనలు చేయాలని దోర్నాల మండలం పాస్టర్ల సంఘం యూనియన్ నాయకులు పాస్టర్ డి యోబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాల క్రీస్తు సంఘం చర్చ్ ఆవరణలో సోమవారం పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు పెద్ద యేసయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేవుని దృష్టికి చెడుగా కనిపించిన నినీవె పట్టణ ప్రజలు మారుమనస్సు పొంది పవిత్ర హృదయంతో ప్రార్థన చేశారని, తప్పిపోయిన కుమారుడు కూడా తన పాపాలను ఒప్పుకొని మారుమనస్సునొంది కుమారుడిగా కాకుండా కూలివానిగా చేర్చుకొని ప్రార్థించాడు. మూడుసార్లు అబద్ధం ఆడుతావని చెప్పిన నమ్మని పేతురు మూడుసార్లు అబద్ధమాడి ప్రశ్చతాపడి మారు మనసుతో జ్ఞాపకం చేసుకున్నాడని, తెలియక చేసిన అపరాధాలను దేవుడు క్షమించటానికి మారు మనసుతో ప్రార్థన చేయాలని పిలుపునిచ్చారు. పాస్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ దేవుని సన్నిధికి





నడిచాక తిరిగి తప్పటడుగులు వేయకూడదని, మేలైన మార్గంలో నడిచి ఇతరులకు మేలు చేయు వారిగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో పాస్టర్ తంగిరాల యాకోబు, పాస్టర్ జి బాబురావు, కార్యదర్శి పాస్టర్ అబ్రహం నాయక్ లు ప్రార్థనలు చేయగా మాజీ ప్రెసిడెంట్ పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు ఆరాధనలో నడిపించారు. ఈ సమావేశంలో దైవ సేవకులు, ట్రెజరర్ చాట్ల శ్యామ్, తంగరాల సురేష్, శాంతి వర్ధన్, పి.జాషువా, వై ఇమ్మానియేల్, పి వెంకటయ్య,ఎస్ పోలయ్య, గౌతమ్ ఎల్లయ్య, సింగ ఆవులయ్య, సాత్విక్, బయన్న,ఆనంద్, మాండ్ల వెంకటేశ్వర్లు యోహాన్ ఊదర డేవిడ్, సింగ ఏసు, పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా రీజినల్ కార్యదర్శిగా అబ్దుల్ ఫరూక్

*కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ ను రీజినల్ కార్యదర్శిగా నియమించి అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, తెలంగాణ రాష్ట్ర యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారులు.*

*రీజినల్ స్థాయి మైనార్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ వారి అభ్యున్నతికి కృషి చేసే అవకాశం తనకు లభించడం ఒక అదృష్టం – అబ్దుల్ ఫరూక్.*

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రకాశం జిల్లా యూనియన్ బ్యాంకు మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ ను నియమిస్తూ హైదరాబాదులో నిర్వహించిన ఆరవ ట్రైనియన్ జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసి అబ్దుల్ ఫరూక్ ను సత్కరించి అభినందించారు. హైదరాబాదులో గత శనివారం యూనియన్ బ్యాంక్ ఆరవ ట్రైనీయన్ జనరల్ బాడీ విస్తృత సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, తెలంగాణ యూనియన్ బ్యాంక్ మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షులు తారీక్ అన్సారి, హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు ,జనరల్ మేనేజర్ కృష్ణన్ , గుంటూరు యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్, యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ రఫీ జానీ తోపాటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి త్రిపుర వరకు యూనియన్ బ్యాంక్ లలో పనిచేస్తున్న అన్ని మతాలకు చెందిన యూనియన్ బ్యాంకు మైనార్టీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా యూనియన్ బ్యాంకులు పనిచేస్తూ మైనార్టీ ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు, పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం, తోపాటు రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించడం తదితర అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ యూనియన్ బ్యాంక్ మైనారిటి వెల్ఫేర్ అసోసియేషన్ కుమంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్న కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ ను గుర్తించి అభినందించారు. ఆ సందర్భంగా షేక్ అబ్దుల్ ఫరూక్ ను ఒంగోలు యూనియన్ బ్యాంకు రీజియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .ఆ సందర్భంగా అబ్దుల్ ఫరూక్ ను శాలువా, జ్ఞాపకతో సన్మానించి అభినందించారు. ఆ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, దేశంలో అనేక బ్యాంకులు పనిచేస్తున్నప్పటికీ వాటిల్లో యూనియన్ బ్యాంకు లలో మాత్రమే మైనార్టీ అసోసియేషన్ ఏర్పడి కొనసాగుతూ ఉండటం హర్షనీయం, అభినందనీయం, గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ లో పనిచేస్తున్న కార్యవర్గ సభ్యులు మైనార్టీల అభ్యున్నతికి ,వారి సంక్షేమానికి కృషి చేస్తూ, వారి కష్టనష్టాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను సన్మానించి అభినందించడంతోపాటు ప్రకాశం జిల్లా రీజియన్ కార్యదర్శిగా నియమించినందుకు అబ్దుల్ ఫారుక్ ధన్యవాదాలు తెలిపి మాట్లాడుతూ, తాను యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి, ఖాతాదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ చురుకుగా పాల్గొంటున్నానని, తనను ప్రకాశం జిల్లా యూనియన్ బ్యాంకు మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమించినందువల్ల ,మైనార్టీ ఉద్యోగుల అభ్యున్నతికి ,వారి హక్కుల సాధనకు కృషి చేయడంతో పాటు, సభ్యుల కష్టనష్టాలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే గొప్ప సదవకాశాన్ని తనకు కల్పించారని, ఈ అవకాశం తన అదృష్టంగా భావిస్తున్నానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని కొమరోలు యూనియన్ బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గా పని చేస్తూ గత 11 సంవత్సరాల క్రితం ఉద్యోగ పదవి విరమణ చేసినప్పటికీ ఇప్పటికీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ హక్కుల సాధన కృషి చేస్తున్న సయ్యద్ రఫీ జానీ పాల్గొనడంతో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన సేవలను కొనియాడుతూ అభినందించారు.




# మేర యువ భారత్ యువ వాలంటీర్లకు నోటిఫికేషన్ విడుదల

**– జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి**




**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రకాశం జిల్లాలో మై భారత్ యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన మరియు అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నియామకానికి అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01 ఏప్రిల్ 2025 నాటికి వయస్సు కనీసం 18 సంవత్సరాలు, గరిష్టంగా 29 సంవత్సరాలు ఉండాలని ప్రకాశం జిల్లా వాసులై ఉండాలి తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్ విద్యార్థులుగా చదువుతున్న వారు ఈ పథకానికి అర్హులు కారని స్పష్టం చేశారు. ఎంపిక ప్రక్రియలో ఉన్నత విద్యార్హతలు కలిగి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అలాగే మై భారత్ అనుబంధ యువజన సంఘాల సభ్యులకు ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలిపారు. ఎంపికైన యువ వాలంటీర్లకు నెలకు రూ. 5,000/- (అన్ని కలిపి) గౌరవ వేతనం అందించబడుతుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 20వ తేదీ చివరి తేదీగా నిర్ణయించబడినందున ఆసక్తి కలిగిన యువత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి కోరారు. ఆన్లైన్ దరఖాస్తు కొరకు https://nyks.nic.in/nycapp/main.asp సంప్రదించండి మరిన్ని వివరాల కొరకు 9963533440 సంప్రదించగలరు.

# సిపిఐ నేత, సీనియర్ న్యాయవాది 'ముదివర్తి' కి ఘన నివాళి

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 17**

సిపిఐ సీనియర్ నేత, సీనియర్ న్యాయవాది, ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ముదివర్తి రాఘవరావు మృతికి పలువురు ఘన నివాళులు అర్పించారు. ఒంగోలు నగరంలోని పలువురు వామపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు ముదివర్తి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, ముదివర్తి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర నాయకులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న), ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు ముదివర్తి రాఘవరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే సిపిఐ సీనియర్ నాయకులు కమ్యూనిజం పత్రిక మాజీ సంపాదకులు ఎం సి వెంకటేశ్వర్లు, ఆసరా కేంద్రం అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, పిడిపిఎఫ్ బ్యాంక్ చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు,ఉప్పుటూరి ప్రకాష్ రావు, మాజీ నగర కార్యదర్శి ఎస్డి సర్దార్, నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, కారుమూడి నాగేశ్వరరావు, ముఠావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కందుకూరి సుభాన్ నాయుడు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ యూనియన్ నాయకులు కే అంజయ్య, షేక్ రవూఫ్, రామలింగం, అన్నెం కొండల నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు డివిఎన్ స్వామి, ఎస్ లలిత కుమారి, ఎమ్మెస్ సాయి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమా రెడ్డి, కే వీరారెడ్డి ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు నన్నపనేని అంజయ్య, కోటేశ్వరరావు, జోనల్ మేనేజర్ బంగారుబాబు, రాజమండ్రి



బ్రాంచ్ మేనేజర్ మూర్తి తదితరులు ముదివర్తి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**లాయర్ల నివాళి..:** సీనియర్ న్యాయవాది ముదివర్తి రాఘవరావు పార్థివ దేహం వద్ద పలువురు లాయర్లు నివాళులర్పించారు. బాగా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భాస్కర్, కే అరుణ, సిహెచ్ నాగేంద్రం, ముదివర్తి రాఘవరావు జూనియర్లు పెళ్లూరి వసుంధర, మోటుపల్లి రేణుక దేవి, కరవది రాఘవరావు, దేవరకొండ శ్రీనివాసమూర్తి, ఎన్ శ్రీనివాస ప్రసాద్, పంగులూరి గోవిందయ్య, కోలా శివప్రసాద్, ఇనకొల్లు వెంకటేశ్వర్లు, లక్ష్మీ కుమారి, దేవ కుమారి తదితరులు ముదివర్తి మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బీజేపీ మైనారిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ షఫీకి అభినందనలు

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

భారతీయ జనతా పార్టీ గిద్దలూరు బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ప్రకటించిన రాష్ట్ర మైనారిటీ స్టేట్ కమిటీ లో గిద్దలూరు అసెంబ్లీ చెందిన షైక్ ఖాదర్ వలి షఫీ( మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ) ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులు అయిన సందర్బంగా పట్టణ బీజేపీ ఆఫీస్‌లో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు కు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, మారుతి ప్రసాద్, జనార్దన్, భూపని సంతోష్, వేమూరి శ్రీనివాసులు, రమేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో షైక్ ఖాదర్ వలి షఫీ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.



# గృహ నిర్మాణాల లక్ష్యం పూర్తవ్వాలి - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ప్రకాశం భవనం నుంచి మునిసిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హౌసింగ్, సచివాలయాల సేవలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పారిశుధ్యము, స్వమిత్వ సర్వే, ఇంటి పన్నుల వసూలు, అక్షర ఆంధ్ర, విద్యా, వైద్యం, డ్వామా, పంచాయతీరాజ్ పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మన్, పి.ఎం.ఏ.వై.-2.0 పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలలో కూడా వేగం పెంచాలని స్పష్టం చేశారు. సచివాలయాల సిబ్బందితో చేయిస్తున్న సర్వేలను కూడా ఈ నెలాఖరు నాటికి ముగించాలన్నారు. ఇంటి పన్నుల వసూలులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయాలని, వారిని పబ్లిక్ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసేలా ఎంఈఓలు తమ పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్గా సందర్శించాలని ఆయన చెప్పారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించుకునేలా పెండింగ్ పనులను పూర్తి చేయాలని పంచాయతీరాజ్, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో రేణుక, ఆర్.ఐ.ఓ. ఆంజనేయులు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, డిఆర్డిఏ పిడి నారాయణ, సిపిఓ సుధాకర్ రెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్తమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రన్న మార్కాపురం జిల్లాగా నామీకరణం చేయండి

### ఏపీ అసెంబ్లీ లో ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మార్కాపురం జిల్లాను ప్రకటించినందుకు, నూతన జిల్లాకు చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టుకుంటామని దయచేసి తోటి అసెంబ్లీ సభ్యులందరూ సహకరించాలని కోరారు. ఈ విషయంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని ఒప్పించాలని సభ్యులను ఆయన సభా సాక్షిగా కోరారు. అనంతరం రైతులు గత వైసీపీ పాలకుల హయాంలో దగాపడ్డారని దానిని గణాంకాలతో సహా అసెంబ్లీలో ప్రస్తావించారు. వెలుగొండ ప్రాజెక్టును గత వైసీపీ పాలకులు పూర్తికాకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి వెళ్ళిపోయి ఈ ప్రాంత ప్రజలను నిలువునా మోసం చేశారని ఆవేదనను వ్యక్తం చేశారు. కానీ కూటమి ప్రభుత్వ హయాంలో ఒక నెలలోనే రాష్ట్ర నిటిపారుదల శాఖ మంత్రి నాలుగుసార్లు సందర్శించడం చరిత్రలో ఎప్పుడు జరగలేదని తెలిపారు. ఈ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో ఉందో తెలుస్తుందని అన్నారు.

# నులిపురుగుల నివారణ పిల్లలకు ఎంతో మంచిది -డాక్టర్ స్వర్ణ గీత





**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

నులి పురుగుల నివారణ ఆరోగ్యపరంగా పిల్లలకు ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర ఆరోగ్య సలహా సంఘం సభ్యురాలు, స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీత చెప్పారు. మంగళవారం నాడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో నులిపురుగుల నివారణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను అందజేశారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వీధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నులిపురుగుల నివారణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ స్వర్ణ గీత అక్కడి విద్యార్థుల చేత నులిపురుగుల ఆల్బెండ జోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ ఆరోగ్యానికి సంబంధించిన పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. అలాగే స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల నందు పొదిలి ఏ ఎం సి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస పాల్గొని అక్కడి విద్యార్థుల చేత నులిపురుగుల పాత్రలను మింగింపజేశారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ ఇమాంస పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ హవా







**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 17**

సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (2026) సెషన్ 1 ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలోనే అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించి గర్వకారణంగా నిలిచారని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. మంగళవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించిన మా విద్యార్థులు బొల్లినేని కార్తీక్ నాయుడు జిల్లాలోనే అత్యుత్తమంగా టౌన్ లో మొదటి స్థానంలో (99.76)పర్సంటైల్ సాధించాడని తెలిపారు. అదే విధంగా మానికొండ హర్షిత్ చౌదరి (98.96),యశస్వి కుమార్ (96.54), లోకేష్ (94.52), అర్యేంద్ర (93.38),శశికళ (92.88), నాగ సాయి (92.22), భవ్యశ్రీ(91.94),లిఖిత సాయి శ్రీ (91.69), రాజేశ్వరి(90.11), తరుణ్ (89.88),వాసవి (89.83)పర్సంటైల్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా జేఈఈ అడ్వాన్స్ కి 30 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని, విద్యార్థులను,తల్లిదండ్రులను, అధ్యాపక సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్, ఇర్ఫాన్, వెంకటరావు,ఇంచార్జి వెంకారెడ్డి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం







**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 17**

మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్ 2026 పరీక్ష ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. 99.56 పర్సంటైల్ సాధించి జిల్లా ఫస్ట్ గా వై రిషిత్ కుమార్ రెడ్డి, జిల్లా సెకండ్ గా ఎం వెంకట విష్ణు, జిల్లా థర్డ్ గా ఎల్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఫోర్త్ గా అవినాష్ రెడ్డి ఫలితాలు సాధించారని శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి ఆలిండియా స్థాయిలో ప్రకాశం జిల్లాలో 99.56% ఉత్తీర్ణత తో మరోమారు భారతదేశ స్థాయిలో చరిత్ర సృష్టించి విద్యార్థుల లక్ష్యాలకు విజయ కిరీటం అందించిన ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతి అని అన్నారు. నిరంతరం సాధన, అధ్యాపకుల మార్గదర్శకత్వం, సిస్టమాటిక్ ప్రాక్టీస్ టెస్టులు, క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఈ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన డైరెక్టర్లకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి రమణా రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల డైరెక్టర్లు ఏ గణేష్ రెడ్డి, ఏ. గంగా శంకర్ రెడ్డి, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా టీషర్టుల సరఫరా -ఎంఈఓ రాజాల కొండారెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

పిఎంశ్రీ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు టీ షర్టులు సరఫరా చేసినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సిఎస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్టులు మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్లు, గైడ్స్, యూనిట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఒకేషనల్ విద్యలో భాగంగా పీఎంశ్రీ పాఠశాలల్లో భారీగా నిధులు వెచ్చించి ఒకేషనల్ సామాగ్రి ఇన్స్ట్రక్టర్లను నియమించటం జరిగిందన్నారు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు, స్కూలు బ్యాండ్ యూనిట్లకు కూడా త్వరలోనే ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు వివిధ రకాల ఆటలు క్రీడల కోసం క్రీడా కోర్టులు క్రీడా ప్రాంగణాలు పీఎంశ్రీ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం నుంచి పిఎంశ్రీ పాఠశాలలకు నేరుగా నిధులు అందుతున్నందున ఆ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ వారంలో పిఎంశ్రీ పాఠశాలలను తనిఖీ చేయనున్నారని అన్ని రికార్డులతో సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేషనల్ ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ గా షేక్ షబానా



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 17**

విజయవాడ అఖిల భారత బీసీ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం జరిగిన బడుగు బలహీన వర్గాల పోరాట వేదిక కార్యక్రమంలో మార్కాపురం పట్టణానికి చెందిన షేక్ షబానా కు నేషనల్ వుమెన్ సెల్ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యవాడ శ్రీనివాస్ ఆమెను నియమించారు. భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చాలో ఉన్న షేక్ షబానా మార్కాపురం జిల్లా, పరిసర ప్రాంతాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె సేవ కార్యక్రమాలను గుర్తించిన అధిష్టానం ఆమెకు ఈ పదవిని పొందడం ఎంతో అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు నా వంతు నేను నా బాధ్యతలు నిర్వర్తించేందుకు కృషి చేస్తారని షేక్ షబానా అన్నారు. ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్గా ఈ బాధ్యతను అప్పగించిన డాక్టర్ సత్యవాడ శ్రీనివాస్ కు షేక్ షబానా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు మండలంలోని అక్కచెరువు, మల్లవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి, ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి శ్రీనివాసుల రెడ్డి పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ ప్రతిభ చాటిన సి.ఎస్.పురం విద్యార్థులు





**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జాతీయ స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష అయిన జెఈఈ మెయిన్స్ లో సి.ఎస్.పురం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మండలానికి గౌరవాన్ని తెచ్చారు.మండల కేంద్రంలోని సి.ఎస్.పురం గ్రామానికి చెందిన కొంగలవీటి శేషారెడ్డి కుమారుడు రిషిక్ రెడ్డి జెఈఈ మెయిన్స్ 99.77 శాతం సాధించి ప్రతిభ చాటాడు. శేషారెడ్డి వృత్తిపరంగా వాహనాల పంచర్ షాపు నిర్వహిస్తూ వచ్చిన ఆదాయంతో కుమారుని చదివించగా, గుంటూరులోని భాష్యం కళాశాలలో శిక్షణ పొందిన రిషిక్ రెడ్డి ఈ విజయాన్ని సాధించాడు. సాధారణ కుటుంబ నేపథ్యంతో ఇంతటి విజయాన్ని అందుకోవడం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారుఅలాగే గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాయుడు రవి కుమారుడు లక్ష్మీ తేజ జెఈఈ మెయిన్స్ లో 99.93 శాతం మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ ప్రదర్శించాడు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న నాయుడు రవి తన కుమారుని కృషితో చదివించి ఈ విజయాన్ని అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బంధువులు , మిత్రులు విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు పంపిణీ





**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మండలంలోని అన్ని పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో, జూనియర్ కళాశాలలో 4988 మంది విద్యార్థులకు గాను 4935 మంది విద్యార్థులకు నులిపురుగు మాత్రలను మింగించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రలు మింగినట్లయితే రక్తహీనత తగ్గించవచ్చని తెలిపారు. ఆల్బెండజోల్ 400మి.గ్రామ మాత్రలు ఏడాదిలో రెండుసార్లు వేసుకుంటే నులిపురుగుల్ని నిర్మూలించవచ్చని సూచించారు. మంగళవారం నాడు ఈ మాత్రలు తీసుకోకుండా ఉన్న మిగిలి ఉన్న వారికి 24వ తేదీ మంగళవారం నాడు మరలా పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు అన్ని పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు చేతులు కడుక్కునే పద్ధతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కృష్ణ చైతన్య, శ్రీకాంత్, రవి కిరణ్, మల్లికార్జునరావు, సిహెచ్ఓ భాస్కరరావు, హెచ్ ఇ ఓ సురేష్, గిరిజ, శ్రీనివాసరావు సుజాత ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 17**

అద్దంకి పట్టణంలోని స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. కాకానిపాలెం, గాజులపాలెం ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. గాజులపాలెం కేంద్రంలో వైద్యాధికారి గొట్టిపాటి. జయసింహ ఆధ్వర్యంలో గాజులపాలెం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత ఏర్పడి, శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తుందని, ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా వీటిని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ఈ కేంద్రం పరిధిలో మొత్తం 6,750 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ?కాకానిపాలెం కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్. ఎస్. ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో సింగరకొండ గురుకుల పాఠశాల సహా పలు



విద్యాసంస్థల్లో శిబిరాలు నిర్వహించారు. ఈ కేంద్రం పరిధిలో మొత్తం 7,077 మంది పిల్లలను లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

**వైద్యుల సూచనలు**

నులిపురుగుల నివారణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని



వైద్యులు సూచించారు. బహిరంగ మలవిసర్జన మానుకోవాలని, తాగే నీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఎస్.కె.ఎం. జాని, ఆరోగ్య కార్యకర్తలు జి. మరియకుమారి, ఎస్. నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

**వ్యవసాయాధికారి పి మధుబాబు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు రైతుసేవా కేంద్రాలలోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు ద్వారా రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవలెనని మండల వ్యవసాయాధికారి పి మధుబాబు తెలిపారు మండలంలోని కంభంపాడు , పెదరాజుపాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సాగు చేసిన వరి మరియు నువ్వులు పంటలను పరిశీలించి సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు మాట్లాడుతూ వరి పంటలో ఆకు చుట్టు పురుగు నివారణ యాజమాన్య పద్ధతులు గురించి,నువ్వులు పంటలో యాజమాన్య పద్ధతులు గురించి, రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవడం వల్ల ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను సంప్రదించి పంట నమోదు చేపించుకోవలెనని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి. రమ్య ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మారువేషంలో జూదం శిబిరంపై మెరుపు దాడి

**- రూ.65,000 నగదు, వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రకాశం పోలీసులు మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు డిటిఎఫ్ ఎస్ఐ లు సుదర్శన్, చెంచయ్య, ఏఎస్ఐ మహబూబ్ బాషా వారి బృందం మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 65,000/-లు నగదు, 5 ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపడుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ప్రకాశం బాలోత్సవం మరియు రాష్ట్ర స్థాయి అబాకస్ విజేతలకు ఘన సన్మానం




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల ఒంగోలు నందు నిర్వహించిన ప్రకాశం బాలోత్సవం పోటీలలో పాల్గొని జిల్లాలోనే అత్యధికంగా 20 అవార్డులు సాధించారు. అదేవిధంగా విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ , వేదిక్ మ్యాథ్స్ పోటీలలో 7 అవార్డులు సాధించి ప్రతిభ చాటారు. ఈ విజయాలను పురస్కరించుకుని పాఠశాల ఆవరణంలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాచర్ల మండల విద్యాశాఖాధికారి బంగారు బాల్యం జిల్లా నోడల్ ఆఫీసర్ వి. గిరిధర్ శర్మ మాట్లాడుతూ స్పందన స్కూల్ విద్యార్థులు అన్ని రకాల పోటీలలో పాల్గొంటూ విజేతలుగా నిలుస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. విజేతలైన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మరో విశిష్ట అతిథి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. స్వరూప రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక అవార్డులు సాధించడం గర్వకారణమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని తెలిపారు. అన్ని రకాల పోటీలకు శిక్షణ అందిస్తున్న స్పందన విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ప్రకాశం బాలోత్సవం విజేతల తల్లితండ్రులను శాలువాలతో సన్మానించి, విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పేర్ల పరమేశ్వర రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ల పట్టాల అక్రమాలపై విచారణ చేపట్టాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు**



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 17**

గత ప్రభుత్వ హాయాములో జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమములో జరిగిన అవకతవకల పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాస్తవమైన లబ్ధిదారులకే పట్టాలు అందజేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సిగ్గం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జగనన్న లేఔట్ లో అక్రమాలపై జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన్న ఓబులేసును కలిసి వినతి పత్రం అందజేశారు. గత వై.కా.పా ప్రభుత్వం పేదలకు జగనన్న ఇళ్ల పట్టాల కార్యక్రమం పేరుతో లే అవుట్ లు వేయకుండా హద్దులు చూపకుండా ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. కాలనీలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. జగనన్న లేఔట్ లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిగిన అవకతవకలపై సర్వే చేయించి ప్రభుత్వం కి సరైన నివేదిక అందజేయాలన్నారు. కొత్తపట్నం ప్రాథమిక పాఠశాల ఎదురుగా నిర్వహిస్తున్న కారపు మిల్లు తక్షణం మూసి వేయించాలని ఇప్పటికే విచారించి నివేదిక ఇచ్చిన ఆ దిశగా చర్యలు తీసుకోలేదని దీని నిర్వహణతో పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాసరావు, జనతా వారధి కో కన్వీనర్ సురేష్ బాబు, ఐటీ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, తిరుమలరావు, సునీల్, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీకి ఉచితంగా న్యాయ సహాయం

**- సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

అర్హత కలిగిన విచారణ ఖైదీకి మరియు శిక్ష పడిన ముద్దాయికి సైతం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలు మరియు మండల న్యాయ సేవాధికారి కమిటీలు ఉచితంగా న్యాయ సహాయం చేసి న్యాయవాది నియమిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా జైలును న్యాయమూర్తి తనిఖీ చేసి అక్కడ ఖైదీలకు అందుతున్న భోజన సదుపాయాలను, వసతి సదుపాయాలను పరిశీలించారు. అదేవిధంగా అక్కడ ఖైదీలకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేయటం వలన తమ యొక్క అమూల్యమైన జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని తద్వారా కుటుంబాలకు దూరం అవ్వటం వల్ల మానసికంగా ఎంతో వేదన అనుభవించాల్సి వస్తుందని న్యాయమూర్తి అన్నారు. అదే విధంగా రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఏమైనా ఉంటే మార్చి 14వ తేదీ జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఇరు వర్గాల ఆమోదంతో వ్యాజ్యాలు పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్ ఎంఏ నాయుడు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్ పి. వీర రాఘవులు జైలు విసిటింగ్ అడ్వకేట్ మొబీనా జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నక్షత్ర సంచలన ఫలితాలు





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 17**

ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు కేరాఫ్ అడ్రస్ నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ నిలిచిందని డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్ -1 2026 పరీక్షా ఫలితాల్లో మెజారిటీ ప్రభుత్వ పాఠశాలలో చదివిన సాధారణ విద్యార్థులతో అసాధారణ ర్యాంక్ సాధించి జాతీయ, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ పర్సంటైల్ నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు సాధించారని తెలిపారు. సి.వై.యశ్వంత్ -- 97.63. ఎస్.భరద్వాజ-- 96.70. వై.చరణ్--- 93.73. కె.వి.వర్షిణి... 91.76 జి.ప్రణతి... 91.69 పర్సంటైల్స్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని జరిగిన కార్యక్రమంలో నక్షత్ర జేఈఈ అకాడమీ డైరెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యాసంస్థకు గుర్తింపు తీసుకురావటానికి సహకరించిన మా విద్యార్థినీ విద్యార్థులకు, పేరెంట్స్ వారి శ్రేయోభిలాషులకు ఈ ఉత్తమ ఫలితాలు సాధించుటకు నిరంతరం కృషిచేసిన మా అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది కి అభినందనలు తెలియజేస్తూ,మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యము కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్ శ్రీ పి.శ్రీనివాసులు , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్తృత్వ పోటీల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు -డాక్టర్ జవహర్ వెల్లడి

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

పోటీ తత్వ పరీక్షల వల్ల విద్యార్థుల్లో నాయకత్వపు లక్షణాలు పెంపొందింపబడతాయని, అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని డాక్టర్ జవహర్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ ఇటువంటి పోటీతత్వ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో చురుకుదనంతో పాటు మేధాశక్తి పెరిగే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. విద్యార్థులకు ఎటువంటి పోటీ తత్వ పరీక్షలు ఏర్పాటు చేసిన జనవిజ్ఞాన వేదిక నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎంఈఓ 2




నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొని పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఆ కుటుంబానికి అండగా ఉంటాం

**రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్**





**పెన్ పవర్ ,కంభం ఫిబ్రవరి 17**

ఆ కుటుంబానికి అండగా ఉంటాం కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ కంభం పట్టణానికి చెందిన వడ్డెర కులస్తులు టీవీ శేఖర్ తమ్మిశెట్టి బాల వెంకటేశ్వర్లు వేముల రాజు వేముల రమణయ్య తమ్మిశెట్టి ప్రసాద్ మంగళవారం వారి స్వగ్రామం వెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చే విధంగా సహాయపడతామని భరోసా ఇచ్చారు. మార్కాపురం సమీపంలోని రాయవరం గ్రామంలో మన వడ్డెర కులస్తులు యువ నాయకుడు తమ్మిశెట్టి శ్రీహరి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావటం జరిగింది. అనారోగ్యతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం కార్పొరేషన్ చైర్మన్ తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చులు నిమిత్తం సొంత ఇల్లు కూడా అమ్మి వేసి వైద్యం చేయించుకొని అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. స్థానిక వడ్డెర నాయకుల ఈ విషయాన్ని చైర్మన్ గారికి తెలియపరచగా ఆ కుటుంబాన్ని మన వడ్డెర బిడ్డ శ్రీహరిని పరామర్శించి. ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం చేసి చంద్రన్న చేయూత స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆకుంటామని భరోసా ఇచ్చారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ తప్పక అమలు చేయాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు**





**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకి కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో విద్యార్థులకి కచ్చితంగా అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు స్పష్టం చేసారు. మంగళవారం ఉదయం నాగులుప్పలపాడు మండలం,పోతవరం గ్రామంలో బీ.సీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం లోని వసతులపై డిఆర్ఓ ఆరా తీశారు. భోజనం మెనూ ప్రకారమే అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వసతులపై మెనూ ప్రకారం భోజనం అందించడంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సక్రమంగా అందుతున్నాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పిల్లలకి అందించే ఆహారం,కోడి గుడ్లను ఆయన పరిశీలించారు. పిల్లలకి , గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పిల్లల ఎత్తు , బరువులను రిజిస్టర్ లో నమోదు చేసిన విధంగా ఉన్నాయా లేక తేడా ఉందా అని ఆయన ఎత్తు,బరువు మిషన్ల ద్వారా పరీక్షించారు. నిత్యం సూపర్ వైజర్ లు, సి.డి.పీ.ఓ లు అంగన్వాడీ కేంద్రాలని తనిఖీ చేసి లోపాలను గుర్తించి వెంటనే సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ, రక్తహీనత నివారణకు ఆల్బెండొజోల్ మాత్రలు ఎంతో ఉపయోగం

### కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ.

### ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగాలను వివరించిన వైద్య అధికారిని వీ.శాంతి.





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17.**

చిన్నారులు ,యువతీ యువకులలో రక్తహీనత నివారణకు ,నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని వి శాంతి తెలిపారు. నులి పురుగుల నివారణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు ,పాఠశాలలు, కళాశాలలో వైద్యాధికారిణి వి శాంతి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారికి కేటాయించిన అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి విద్యార్థులతో మింగించారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, వైద్యాధికారిణి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఉదరంలో నులి పురుగులు ఏర్పడం వల్ల జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుందని, అంతేకాక రక్తహీనత తో పాటు అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని ,విద్యార్థులలో పెరుగుదల తగ్గిపోతుందని, జ్ఞాపకశక్తి తగ్గటం ,శరీరం బలహీనంగా మారడం, చురుకుదనం తగ్గటం, నీరసం ఏర్పడడం తదితరుల అనారోగ్య సమస్యలు ఏర్పడగలవని ఆమె తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ,వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు. అందువల్ల విద్యార్థులు ఆల్బెండజోలు మాత్రలు తీసుకుంటూ వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆమె కోరారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ,తదితర అనారోగ్యకరమైన సమస్యలు ఏర్పడవని అందువల్ల విద్యార్థులు ఎలాంటి అపోహలకు, భయాందోళనకు గురి కాకుండా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటూ, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వాలని ఎలాంటి చిన్న అనారోగ్య సమస్య ఏర్పడినా, విద్యార్థులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని ఆమె కోరారు .విద్యార్థులు కూడా వారి గ్రామాలలో గల ఆరోగ్య ఉప కేంద్రాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యంతో మనుగడ సాగిస్తూ గొప్ప విద్యావంతులు కావాలని ఆమె కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్లు ఆవులయ్య, సౌజన్య తో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తమ పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగు సూచనలు సలహాలు ఇచ్చిన వైద్యాధికారిని శాంతి కి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవ సంబరాలు



**త్రిపురాంతకం ఫిబ్రవరి 18 పెన్ పవర్**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర మరియు శ్రీబాలా త్రిపుర సుందరీ దేవి రథోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరీక్షణ బాబు అతిథిగా పాల్గొన్నారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు ఆలయ అర్చకులు ధూపాటి విశ్వ నారాయణ శర్మ త్రిపు రాంతకేశ్వర ఆలయం నుండి ఉత్సవ విగ్రహాలను రథం మీదకు తరలించి పూజలు నిర్వహించి భక్తులు ఆ యొక్కరథాన్ని ముందుకు లాగారు త్రిపు రాంతకం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిక హాజరై రథోత్సవ వేడుకలు రథ కదలికలు చూసి భక్తులు తిలకించారు ఆలయ సమీపాన సామాజిక వర్గాలుగా అన్నదాన సత్రాలలో వచ్చినభక్తులకు భోజనాలు నిర్వహించారు ఆలయ సమీపన కోలాటాలు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో డి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు మంది పేకాట జూదరుల అరెస్టు

### రూ 13 ,200ల నగదు స్వాధీనం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

గిద్దలూరు మండలం అక్కల రెడ్డిపల్లి గ్రామ శివారులో పొలాల్లో పేకాట శిబిరం పై గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు .పేకాట ఆడుతున్న ఆరు మందిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ 13,200 ల నగదును స్వాధీన పరచుకొని పేకాట జూదరులను అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ పేకాట, మట్కా గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. జూదాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు.

## విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త అవసరం

### రాష్ట్ర తెలుగుదేశం నేత గునుపూడి భాస్కర స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు. మంగళవారం నాడు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువులో కూడా రాణించగలరని చెప్పారు. అందువల్ల విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థినుల చేత నులిపురుగుల ఆల్బెండజోల్ మాత్రలను భాస్కర్ స్వయంగా మింగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

నూతనంగా విద్యుత్ టవర్ లైన్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు వంట కాలనీ,మీరావలి బేకరీ, గాంధీ పార్క్ మెయిన్ గేట్ , మాంటిసోరి స్కూల్ , కొండయ్య బొంకు, సాయిబాబా టెంపుల్ , గాయత్రి మందిరం , బెథూన్ నర్సింగ్ హోమ్, విన్నకోట వారి వీధి, ఖద్దరు ఆఫీసు రోడ్, సిద్ధా రాఘవరావు బజార్, ఉమామహేశ్వర కాలేజ్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఒంగోలు విద్యుత్ డిఈఈ కె.వి పాండు రంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## ముగిసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు వేలాది శివభక్తులకు వైద్య సేవలు

### దాతలు,వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపిన డా. ఏలూరి రామచంద్రారెడ్డి



**పెద్ద దోర్నాల, పెన్ పవర్ ఫిబ్రవరి 18:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం పాదయాత్రగా వెళ్లే శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం లీ ఫార్మా మరియు ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాలలో ఈ నెల 14,15,16 తేదీలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. ఈ నెల 14వ తేదీన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పీ. శ్రీనివాసులు గారు ప్రారంభించిన ఈ మెడికల్ క్యాంపు మూడు రోజులపాటు నిర్విరామంగా కొనసాగి సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ క్యాంపులో వేలాదిమంది శివభక్తులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. వైద్యులు భక్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులు అందజేసి తగిన వైద్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పాదయాత్రలో పాల్గొనే శివభక్తులకు సేవ చేయడం ఎంతో పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, స్వచ్ఛందంగా పాల్గొన్న వాలంటీర్లు, సందర్శించిన అధికారులు, మరియు సేవలను సద్వినియోగం చేసుకున్న శివభక్తులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజ సేవకు ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని ఆయన వెల్లడించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17**

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస కోరారు. మంగళవారం నాడు పొదిలి పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గల మండల ప్రాథమిక పాఠశాల లో అమలు జరుగుతున్నా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమామ్ సా అక్కడ వండిన ఆహార పదార్థాలను ఆయన స్వయంగా పరిశీలించడంతోపాటు సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆశయాలను అమలు చేసే విధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టవంతంగా, లోప భూయిష్టంగా అమలు పరచాలని ఇమాంస సూచించారు. అలాగే



పాఠశాల విద్యార్థుల తో ఆయన పలు విషయాలను ముచ్చటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల విద్యార్థులతో కలసి చైర్మన్ ఇమాంస కూడా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం నాయకు లు కూడా పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 17**

త్రిపురాంతకం మండలం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి మరియు బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి తిరుణాల సందర్భంగా "ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ "గూడూరి ఎరిక్షన్ బాబు" పాల్గొని ఎడ్ల పందాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ.. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ క్రీడలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల గర్వకారణమైన ఒంగోలు జాతి ఎడ్ల శక్తి, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికలుగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండలం టీడీపీ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు ఎడ్ల పందాలు నిర్వహణ కమిటీ సభ్యులతో పాట్లు భారీ ఎత్తున మార్కాపురం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చి మరి వీక్షిస్తున్నారు.

## అట్టహాసంగా లేగదూడల ప్రదర్శనా





**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆర్థిక సహకారం తో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమ మంగళవారం స్థానిక వలేటివారిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక సహకార సంఘు అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా జి శ్రీధరరావు మాట్లాడుతూ సకాలములో దూడలకు, గేదలకు నులి పురుగుల మందులు, టీకాలు ముందస్తుగా వేసి పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. వలేటివారిపాలెం సహాయ సంచాలకులు డా ఇ. చెన్నకేశవులు మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ మరియు దూడలకు జున్ను పాలు ప్రాముఖ్యత గురించి వివరించారు ఒక పాడి పశువుల ఇంట్లో ఉంటే ఒక ఎకరా భూమి తో సమానముగా ఆదాయం వస్తుందని అన్నారు. మండల పశు వైద్యులు డా యస్ సుధాకర్ మాట్లాడుతూ పాలలో వెన్న శాతం పెరుగుటకు చూచనలు సలహాలు తెలియజేశారు. అందాల పోటీలలో గెలుపొందిన లేగ దూడల యజమానులకు బహుమతులతోపాటు మినరల్ బ్రిక్స్, నులి పురుగుల మందులు మరియు లివర్ టానిక్స్ అందజేశారు . ఈ కార్యక్రమంలో చిన్నపవని డాక్టర్ సుబ్రహ్మణ్యం , కోవూరు డాక్టర్ శ్రీకాంత్, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వలేటి నరసింహ, వలేటి మధు, కాకుమాని ఆంజనేయులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీలత, పశు సహాయకులు కిరణ్, తిరుణ్, రమేష్,అశోక్,చౌడయ్య వెంకటరావు, మౌనిక, లీల మనోహర్ ప్రవీణ్ , వినోద్ చౌడయ్య, శరత్, పాల్గొన్నారు.

## విజయవాడ రణభేరికి తరలిన యుటిఎఫ్ శ్రేణులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

12 వ పిఆర్సి నియామకం, ఆర్థిక బకాయిల సాధన, సి పి యస్ రద్దు ప్రధాన ఎజెండాలు గా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) విజయవాడలో తలపెట్టిన రణభేరి ధర్నా కు మండలం నుండి ఉపాధ్యాయులు తరలి వెళ్లారు.జిల్లా కార్యదర్శి పి తిరుపతి రెడ్డి, కుటుంబ సంక్షేమ పథక డైరెక్టర్ జె. వెంకటరావు, హస్తి వీరాంజనేయులు, పి దేవదాస్, ఉదయ్ కుమార్, కె నాగేశ్వరరావు, జి వెంకటేశ్వర్లు, జి కొండలరావు, వి శ్రీనివాసులు, మానం శ్రీనివాసులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే వేతన కమిటీని వేయాలని, పెండింగ్ లో ఉన్న వేల కోట్ల బకాయిలు దశల వారీగా చెల్లించుటకు విధానాన్ని ప్రకటించాలని, 2003 డిఎస్సి వారికి తక్షణమే ఓపిఎస్ అమలు చేయాలని, సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.



# అయిన ముక్కుల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 17**

మండలంలోని అయినముక్కుగ్రామం లో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది.కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో సాగులో ఉన్న జొన్న పంటలను సందర్శించడం జరిగింది. రబీ లో సాగు చేసిన పంటలను ఈనెల 20 తేది లోపల అందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ పథకం కింద నోమోదు అయినా ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట నమోదు సంఖ్య గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద నోమోదు చేపించుకోవాలని తెలిపారు. అలా చేపించని రైతులకు పీఎం కిసాన్ నగదు జమ కాదు కాబట్టి రైతులు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాగే రైతు యాప్ అవగాహన కల్పించి, రైతు ఈ కేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఎం. శివ శైలజ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి నైపుణ్యాలు కలిగి ఉండాలి -జి సి డి ఓ హేమలత





**తాళ్లూరు ఫిబ్రవరి 17 పెన్ పవర్**

మండలంలోని తూర్పు గంగవరం లో గల పీఎం సూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతనంగా ఆవిష్కరించిన ఒకేషనల్ ల్యాబ్ ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా జిసిడిఓ హేమలత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైఎస్ఆర్ కే ప్రసాద్ మరియు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎస్ కే శంషాద్ బేగం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి మొత్తం పరిశీలించి ల్యాబ్ లోని బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ అలాగే హెల్త్ కేర్ సెంటర్ ఎక్విప్మెంట్ మొత్తాన్ని చెక్ చేసి పిల్లలందరికీ వీటి గురించి అవగాహన చేయాలని ప్రత్యేక విద్యార్థికి ఒకేషనల్ విద్యపై ఆసక్తి కలిగేలా చేయాలని ఒకేషనల్ ట్రైనర్స్ యారగొర్ల అంజిబాబు, సిహెచ్ దావీదులకు తెలియజేశారు అనంతరం పాఠశాలలోని కిచెన్ గార్డెన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్లు కిషోర్ మరియు మురళి ఇతరు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంట్రాల గ్రామ వైకాపా అధ్యక్షులుగా పోతులూరయ్య



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 17**

పెంట్రాల గ్రామపంచాయతీ వైకాపా అధ్యక్షునిగా మాజీ ఎంపీటీసీ కొమ్మి పోతులూరయ్య ను ఎన్నుకున్నారు. వైస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన గ్రామ కమిటీ నియామక కార్యక్రమం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు వేస్తున్నారు. మంగళవారం లింగసముద్రం మండలం పెంట్రాల గ్రామ పంచాయితీ నందు మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ, అనుబంధ విభాగాలు పూర్తి చేశారు. గ్రామ అధ్యక్షునిగా కొమ్మి పోతులురయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కిష్టయ్య,సర్పంచ్ మన్నేపల్లి బాబురావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, చాగం హజరుత్తయ్యరెడ్డి, గోసు గోపి, బొడ్డు ప్రసాద్, జంపాల వెంకటేశ్వర్లు, మితుకుల్లా ఆంజనేయులు, కిలారి వెంకటేశ్వర్లు, జడ సాల్మన్, జడ కుమార్,ఓరుపల్లి సింహాద్రి, షేక్ షఫీ, చీమల శ్రీనివాసులు, దబ్బుగొట్టు కాలేష్, వంకాయలపాటి నరసింహశీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొమరోలు ప్రగతి కళాశాలలో ముందస్తు రంజాన్ ఇఫ్తార్ వేడుకలు

**మత పెద్దలను ఆహ్వానించి వారితో ప్రత్యేక ప్రార్ధనలు చేయించిన కళాశాల ప్రిన్సిపాల్ కందుల సందీప్ రెడ్డి దంపతులు.**

**ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులను, కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఆశీర్వదిస్తూ ,దువా చేసిన మత పెద్దలు.**

**మత పెద్దలను నమాజు శాలువాలు, టోపీలతో సత్కరించిన ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి అధ్యాపకులు.**

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రంజాన్ మాసపు ముందస్తు ఇఫ్తార్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కళాశాలలో ప్రతి సంవత్సరం సర్వమత ప్రార్ధనలు, వేడుకలు నిర్వహిస్తూ, మతసామరస్యాన్ని పాటిస్తూ పెంపొందిస్తున్నారు. ఉగాది, సంక్రాంతి ,రంజాన్, క్రిస్మస్ పండుగలను పురస్కరించుకొని ఆయా మతాల పెద్దలను ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో కళాశాలలో ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలు,ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేయిస్తూ కళాశాల అభివృద్ధికి, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు కళాశాల యాజమాన్యం కృషి చేస్తున్నది. అందులో భాగంగా ఈ ఏడాది రంజాన్ మాసం ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకొని మంగళవారం ఆ కళాశాలలో ఇఫ్తార్ విందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు పట్టణంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆసీనులైన మత పెద్దలు కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కు హాజరుకానున్న విద్యార్థులకు మంచి ఆరోగ్యం కల్పించాలని, వారు ప్రశాంత వాతావరణంలో,నిర్భయంగా,సంతృప్తికరంగా పరీక్షలు రాసే శక్తిసామర్థ్యాలు కల్పించాలని, విద్యార్థులు అందరూ అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు, కొమరోలు మండలానికి ,వ్యక్తిగతంగా విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా విద్యార్థులను ఆశీర్వదించాలని, కళాశాల యాజమాన్యం




అధ్యాపకుల కృషికి తగిన ఫలితం ఇవ్వాలని, ప్రగతి కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ, ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించే విధంగా ఆశీర్వదించాలని కోరుతూ మత పెద్దలు అల్లాతో దువా చేశారు .అదే కార్యక్రమంలో రంజాన్ మాసపు ప్రాముఖ్యత, ముస్లిం విద్యార్థులు పాటించవలసిన అంశాలను, పబ్లిక్ పరీక్షల సందర్భంగా పాటించవలసిన విషయాలను వివరిస్తూ పలువురు మత పెద్దలు ఉపన్యసించారు. తమ ఆహ్వానం మేరకు తమ కళాశాలలో నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందు వేడుకలకు హాజరై విద్యార్థులను ,తమను ఆశీర్వదిస్తూ అల్లా తో దువా చేసిన ముస్లిం మత పెద్దలకు



తెలిపారు కాలేజీ ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మత పెద్దలను కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి నమాజ్ శాలువాలు, టోపీలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మత పెద్దలు హాఫీజ్ లు షేక్ షఫీ ఉల్లా, అబ్దుల్ హమీద్, అబూబకర్, మౌలానా, మహబూబ్ బాషా, కొమరోలు మండల ప్రభుత్వ ఖాజీ షేక్ ఫక్రుద్దీన్ మౌజన్ లు మొహద్దీన్ సాహెబ్ ,మహమ్మద్ తోపాటు రంజాన్ ఇఫ్తార్ విందు వేడుకల ఏర్పాట్ల ఆర్గనైజర్, పెన్ పవర్ ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ గోల్కొండ మహబూబ్ వలి, కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి దంపతులు ,అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువు, ఆరోగ్యం రెండు ముఖ్యమే జేసీ శ్రీనివాసులు





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 17**

విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు విద్యార్థులకు తెలిపారు. మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు శుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మార్కాపురం డి ఎం హెచ్ ఓ టి. వాణిశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టు నెలలో రెండుసార్లు జరుగుతుందని ఒకటి నుంచి 19 సంవత్సరాలు లోపు విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కాపురం జిల్లాలో 2.93 లక్షల మంది విద్యార్థులకు ఈ నులిపురుగుల మాత్రలు అందించనున్నట్లు ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కె. రాహుల్, మార్కాపురం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మనస్సే, కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజన, ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్, రాష్ట్ర కన్సల్టెన్స్ నరేష్, గంగాధర్, ఇతర ఆరోగ్యసక సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల తో కలసి మైమరచి నృత్యం చేసిన కృష్ణ కిషోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 17**

గిద్దలూరు పట్టణంలోపాతాళ నాగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా మూడవరోజు రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గంగా ,పార్వతి ,సమేత పాతాళ నాగేశ్వరుని రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం ఇరువురు దేవేరులతో కలిసి పాతాలనాగేశ్వరుడు సుందరంగా రథాన్ని అధిరోహించి పట్టణ పురవీధుల్లో విహరించారు పురవీధుల గుండా ఊరేగింపుగా సామి వేన్చేస్తుండగా భక్తులు వార్లు పోస్తూ , పూలవర్షం కురిపిస్తూ "హర హర మహా శంభో శంకర " నినాదాలతో మారువీధులు మార్మోగుతుండగా . అడుగడుగునా భక్తులు , హారతులు ఇచ్చారు . మహిళలు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తి ,ప్రపత్తు లు చాటుకున్నారు. కేరళ డప్పు వాయిద్యాల , ఉత్సాహాన్ని రెట్టింపు చేయగా, ముత్యాలతో అలంకరించిన వివిధ రకాల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాంతార వేషాలలో ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. సంప్రదాయ నృత్యాలు, భక్తి గీతాలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే సోదరులు టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ శివపార్వతుల రథాన్ని లాగి పునీతులయ్యారు. ఎప్పుడు రాజకీయాల్లో బిజీ బిజీగా ఉండే నాయకుడు కృష్ణ కిషోర్ ఒక్క సారిగా ప్రజల మధ్యకు చేరుకొని కేరళ డప్పు వాయిద్యాల ,తాళాల కు ముగ్ధులై ప్రజలందరితో



కలిసి వాద్యాలకు అనుగుణంగా నృత్యం చేసి భక్తులను ప్రజలను అబ్బుర పర్చారు. కృష్ణ కిషోర్ నృత్యం చేస్తున్నంత సేపు ప్రజలు ఉత్సహంగా వారు చిందులేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు . ఈసందర్భంగా తమ నాయకుని నృత్యం చూస్తున్న టిడిపి శ్రేణులు డప్పులకు అనుగుణంగా నృత్యాలు చేశారు. రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది . పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 17**

కొత్తపట్నం మండలం మాడనూరు గ్రామం నందు మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన రథోత్సవాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కబాడీ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రజాదర్బార్



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 17**

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఒంగోలులోని టీడీపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు చెప్పుకున్నారు. స్పందించిన దామచర్ల వారి సమస్యలను సావధానంగా విని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, పింఛన్లు వచ్చేలా చూడాలని, రేషన్ కార్డులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. మరికొందరు సామాజిక సమస్యలను దామచర్ల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరారు.

# 14వ మారిటైమ్ బోర్డు సమావేశం

**- పాల్గొన్న ఛైర్మన్ దామచర్ల సత్య**



**మంగళగిరి,**

మంగళగిరి లోని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్యాలయం నందు 14 వ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా, రోడ్లు ఱ భవనాల కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, మారిటైమ్ బోర్డు సిఇఒ అభిషేక్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com